01ATP25_01ATP25.qxd 25-11-2023 PM 10:41 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 26 నవంబర్ 2023 | పేజీలు : 04


# ప్రభుత్వాన్ని ప్రజల వాకిట్లోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిదే..

- ప్రజలు ఏకపక్షంగా రాజన్న బిడ్డను మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్నారు
- పథకాల వెల్లువలో టిడిపి, జనసేన పార్టీలు కొట్టుకుపోవడం ఖాయం



బిటి రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి





గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

రాప్తాడు, నవంబర్ 25 ప్రభాతవార్త

రాప్తాడు నుంచి అయ్యవారి పల్లి, బుక్కచెర్ల మీదుగా తోపుదుర్తి రగామం వరకు 2 కోట్ల 40 లక్షల రూపాయలతో నిర్మించిన బిటి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని ప్రజల వాకిట్లోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిదేనని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. రాప్తాడు నుంచి అయ్యవారి పల్లి, బుక్కచెర్ల మీదుగా తోపుదుర్తి గ్రామం వరకు 2 కోట్ల 40 లక్షల రూపాయలతో నిర్మించిన బిటి రోడ్డును శనివారం ప్రారంభించారు. అనంతరం అయ్యవారిపల్లి, బుక్కచెర్ల గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 6 వేల ఓట్లు కలిగిన ప్రసన్నాయపల్లి పంచాయితీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా దాదాపు 75 కోట్ల రూపాయలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమా చేశారు. సచివాలయాలను ఏర్పాటు చేసి వాలెంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను నేరుగా ఇంటింటికీ అందిస్తున్నారు. పట్టాలు లేని వారికి పట్టాలు, ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు ఇస్తున్నామన్నారు. మన ముఖ్యమంత్రి తీసుకొచ్చిన సచివాలయాలు, వాలెంటీర్ల వ్యవస్థలను దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలూ చూస్తున్నాయి. తమిళనాడు రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద 600 సచివాలయాలు ఏర్పాటు చేస్తున్నారు. మన రాష్ట్రంలో 15వేల సచివాలయాల ద్వారా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. మధ్య వర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకే వివిధ పథకాల సొమ్మును జమ చేస్తున్నామన్నారు. నాడునేడు కార్యక్రమం ద్వారా చిన్న చిన్న ప్రభుత్వ స్కూళ్లను సైతం కార్పొరేట్‌స్థాయి స్కూల్లుగా మార్చేశారన్నారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఏకపక్షంగా రాజన్న బిడ్డను మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్నారన్నారు. పథకాలు కావాలంటే స్థానికంగా ఉండే సర్పంచుల వద్దకుగాని, జన్మభూమి కమిటీల సభ్యుల వద్దకుగాని వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. పరిటాల సునీత, మురళీ ఇళ్ల వద్దకు వెళ్లి కాచుకోవాల్సి ఉండేది. కండువా వేసుకుంటేనే పథకాలు వచ్చేవి. ఈరోజు ఎవ్వరి వద్దకు వెళ్లాల్సిన పనిలేదు. ప్రభుత్వమే మీ ఇంటి వద్దకు వచ్చిన ఏ పథకానికి అర్హులే చెబుతూ దరఖాస్తు చేయించి అమలయ్యేలా చూస్తున్నారు. ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు ముఖ్యమంత్రి. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహ సారథులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు క్రికెటర్ అంబటి రాయుడు



క్రికెటర్ అంబటి రాయుడును సన్మానిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి



ఆలూరు ఎర్రిస్వామిరెడ్డి ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ

బుక్కరాయసముద్రం నవంబర్ 25 ప్రభాతవార్త

క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లి తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకరావాలని విద్యార్థినీ విద్యార్థులకు క్రికెటర్ అంబటి రాయుడు సూసించారు. శనివారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రోటరీపురంలో ఉన్న ఎస్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో 2023లో చేరిన నూతన విద్యార్థినీ విద్యార్థుల స్వాగతోత్సవం(ప్రభవ) కార్యక్రమానికి ముఖ్య అథితులుగా ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు హాజరైనారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి స్వాగతం పలికారు. అనంతరం బుక్కరాయసముద్రం మండలకేంద్రంలోని ముసలమ్మకట్ట దగ్గర ఉన్న దివంగతనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. వైఎస్సార్సీపీ శింగనమల నియోజకవర్గం యువ నాయకుడు ఆలూరు ఎర్రిస్వామిరెడ్డి ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం నుంచి కళాశాల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కళాశాలలో ఏర్పాటు చేసిన స్వాగతోత్సవ (ప్రభవ) కార్యక్రమంలో ముందుగా మాజి క్రికెటర్ అంబటి రాయుడు, కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం సాంబశివారెడ్డి మాట్లడుతూ కళాశాల యాజమాన్యం కల్పించే వివిధ సదుపాయాలను సక్రమంగా వినియోగించు కుంటూ, శిక్షణలను అందుకొని విద్యా పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని ఉజ్వలభవిష్యత్తుకి సోపానాలు వేసుకొని కళాశాలకు మంచిపేరు తీసుకరావాలని సూసించారు. ఏపి ఎంసెట్‌లో ఉత్తమ ర్యాంకులు సాదించిన విద్యార్థులను సత్కరించి అభినందించారు. క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి వైసిపి నాయకులు ఆలూరు రమణరెడ్డి, జడ్పిటీసీ నీలం భాస్కర్, సర్పంచుపార్వతి, వైస్‌ఎంపీపీ2 సాకేలక్ష్మినారాయణ, జెసీఎస్ మండల కన్వీనరు పసులూరు బయపరెడ్డి, ముత్యాలుశీనా, పూలనారాయణస్వామి, పురుషోత్తం, పెద్దకొండయ్య, కాలవ నారాయణ స్వామి, మండల కన్వీనరు నరేష్, ముత్యారంగా, జంతులూరు రామ్మోహన్ రెడ్డి, చంద్రమోహన్, వరికూటికాటమయ్య, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పోషకాహార అవగాహన శిబిరం





సమావేశంలో మాట్లాడుతున్న ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వైవి.మల్లారెడ్డి, కార్యక్రమానికి హాజరైన మహిళలు

అనంతపురం, నవంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాలోని 8 మండలాల్లో ఇక్రిశాట్, అనంతపురం కేంద్రంగా పనిచేస్తున్న ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలు, కౌమార బాలికల కోసం ఐదు రోజులపాటు నిర్వహించిన పౌష్టికాహారం, ఆరోగ్య అవగాహన కార్యక్రమం శనివారం ముగిసింది. ముగింపు సమావేశంలో ఎఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వైవి.మల్లారెడ్డి మాట్లాడుతూ.. వాల్‌మార్ట్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో, ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ సెమీ-ఎరిడ్ ట్రాఫిక్ (ఐసిఆర్ఐఎస్ఎటి) యొక్క ఆగ్రిబిజినెస్ అండ్ ఇన్నోవేషన్ ప్లాట్ ఫాం (ఎఐపి) రైతుల జీవనోపాధిని బలోపేతం చేయడం, మెరుగైన ఆ దాయాల కోసం విలువ గొలుసులను అమలు చేస్తున్నాయని చెప్పారు. సస్టైనబుల్ డెవలప్‌మెంట్ కోసం మార్కెట్ అవకాశాలను వినియోగించుకోవడం ద్వారా (అనంత సమృద్ధి) అనే చిరుధాన్యాలతో చేసిన తిను పదార్థాలను అనంతపురంలో విక్రయాలు చేస్తున్నారు. ప్రాజెక్టు పరిధిలోని ఎనిమిది మండలాల్లోని రైతులు పండిస్తున్న మినుములను ముద్దులాపురం యూనిట్‌లో ప్రాసెస్ చేయడంతోపాటు 30 వేల కుటుంబాలకు పూర్తి స్థాయిలో పౌష్టికాహారం అందజేస్తున్నామని మల్లారెడ్డి తెలిపారు. సాగుదారులచే విలువ జోడింపు, వినియోగం చేయబడుతున్నాయి అని అన్నారు. ఆత్మకూరు, రాప్తాడు, ధర్మవరం, శెట్టూరు, కుందుర్పి, బెలుగుప్ప, కళ్యాణదుర్గం, కూడేరు తదితర ప్రాంతాల్లోని కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలను ఇక్రిశాట్ అసోషియేట్ సైంటిస్ట్ దిశాబోస్, సీనియర్ అధికారి తమిళసెల్వి నెదుమారన్ సందర్శించి నవంబర్ 21 నుంచి 25 వరకు మహిళలతో మమేకమై పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. మహిళల్లో ఆరోగ్యకరమైన ఆహారం తక్కువగా ఉంది అని గుర్తించారు. అయితే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న ఆహారం వారి అవసరాలను తీరుస్తోందని వారు అభిప్రాయ పడ్డారు. శనివారం ఉదయం ముద్దలాపురంలో అనంత సమృద్ధి రెడీ టు ఈట్, క ఉక్ ఉత్పత్తుల ఫ్యాక్టరీ అవుట్‌లెట్‌ను ప్రారంభించారు. జల్లిపల్లికి చెందిన వికలాంగ దంపతులు ఔట్‌లెట్‌ను నిర్వహిస్తారు. అవగాహన కార్యక్రమంలో ఇక్రిసాట్ ఎగ్జిక్యూట్ మేనేజర్ అనిల్ క్రాంతి పాల్గొనేవారికి ప్రాజెక్టు యొక్క బేస్ లైన్ సర్వే డేటా ఆధారంగా అనంతపురంలో పోషకాహార లోపం, రక్తహీనత పరిస్థితి యొక్క తీవ్రత గురించి చెప్పారు. రోజువీరా ఆహారంలో మినుములను చేర్చుకోవడం వల్ల రోగాలు ఎలా నివారించవచ్చో వారికి తెలిపారు. అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరం యొక్క లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని, ఇక్రిసాట్ బృందం అవగాహన సెషన్‌లు, ఫోకస్ గ్రూప్ డిస్కర్షన్ ద్వారా ఇంటి స్థాయిలో మెరుగైన పోషకాహారం కోసం రోజువారీ ఆహారంలో మినుములను చేర్చడం యొక్క ప్రాముఖ్యతపై దృష్టి సారించింది. ప్రాజెక్టు మండలాల్లోని గ్రామాల్లో గర్భిణులు, బాలింతలతో ఈ ఫోకస్ గ్రూప్ చర్చలు నిర్వహించారు. పేరుగుతున్న పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణీలు, పాలిచ్చే మహిళలకు పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను ఇక్రిసాట్ బృందం వారితో చర్చించింది. గ్రూప్ సభ్యులు ఉత్సాహంతో సమాచారాన్ని స్వీకరించారు. మార్కెట్ అనుసంధానాలను నిర్మించడం ద్వారా జీవనోపాధి అభివృద్ధికి పోటీ తత్వంతో కూడిన స్థిరమైన విలువ గొలుసును (వాల్యూచైన్) అభివృద్ధి చేయడం ప్రాజెక్టు యొక్క మొత్తం లక్ష్యం. ఇంకా, ఈ ప్రాజెక్ట్ ప్రాంతంలోని 300 గృహాలకు పోషకాహార అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. సెషన్ తర్వాత, ప్రతిరోజు, ఒక రెడీ-టు-కుక్, ఒక రెడీ-టు-ఈజ్ ఫుట్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ)-ఆమోదిత ఉత్పత్తిని పాల్గొనేవారికి రుచి చూడటానికి అందించబడింది. ఉత్పత్తుల యొక్క మొత ం ప్రాధాన్యత, ఆమోదయోగ్యతను అంచనా వేయడానికి వినియోగదారుల అంగీకార సర్వే ఈ రుచిని అనుసరించింది.

# రాప్తాడులో ఎవరేం చేశారో ప్రజలే నిర్ణయిస్తారు

- మాజీ మంత్రి పరిటాల సునీత



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, నవంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గంలో ఎవరు హత్యలు చేశారో.. ఎవరు హత్య కేసుల్లో ఉన్నారో.. ఇప్పటికీ కోర్టులను హాజరు కాకుండా తిరుగుతున్నది ఎవరో జిల్లా ప్రజలకు తెలుసని, మాజీ మంత్రి పరిటాల సునీత.. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం రూరల్ పరిధిలోని పాపంపేటలో 5వ రోజు కూడా బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యారణ్యనగర్‌లో స్థానిక టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలతో ఉమ్మడి మేనిఫెస్టోపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఉమ్మడి మేనిఫెస్టోలోని పథకాల గురించి వివరిస్తూ ముందుకు సాగారు. కొందరు కాలనీ వాసులు స్థానికంగా ఉన్న సమస్యల గురించి సునీత దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలనీల్లో రోడ్లు, ఇతర సౌకర్యాలు లేవని మేము మాట్లాడితే.. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి హత్యలు, కేసుల గురించి మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. నువ్వు నాలుగు కోట్ల సంక్షేమం అందించామని చెబుతున్నావ్.. మరి నాలుగు లక్షలు ఖర్చుతో రోడ్డు వేయించలేవా అంటూ నిలదీశారు. గతుకుల రోడ్లు ఉన్నాయంటూ స్వయంగా ఎమ్మెల్యేనే చెబుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. సమస్యల గురించి మాట్లాడకుండా పరిటాల కుటుంబాన్ని విమర్శించేందుకే సమయం కేటాయిస్తున్నారని ఫైర్ అయ్యారు. గతంలో మీరు చేసిన హత్య కేసులు ఇంకా కోర్టుల్లో నడుస్తున్నాయని వాయిదాలకు కూడా సరిగా వెళ్లకుండా తప్పించుకుంటున్న మీరా మా కుటుంబం గురించి మాట్లాడేది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఎన్ని రోజులు పరిటాల కుటుంబం గురించి మాట్లాడుతూ.. కాలం గడుపుతారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా రాప్తాడు సెటిల్‌మెంట్లు, దందాలు చేస్తున్నారనేది అందరికీ తెలుసన్నారు. మీరు మీ సోదరులు చేస్తున్న దౌర్జన్యాలు ఏ గ్రామంలో అడిగినా చెబతారని, మరీ ముఖ్యంగా మీ పార్టీ నేతలే చెబుతారన్నారు. అలాంటి మీరు మా పాలన గురించి మాట్లాడుతారా అంటూ విమర్శించారు. మా ఇంటి వద్దకు ఎవరొచ్చినా మంచిగా మాట్లాడే పద్ధతి మాకుందని, మీలాగ మీ గెలుపు కోసం కృషి చేసిన వారినే పట్టించుకక ఓకుండా అవమానించే సంస్కృతి మాది కాదన్నారు. నియోజకవర్గంలో ఎవరేం చేశారో.. ప్రజలకు ఎవరు ఎంత మంచి చేశారో వచ్చే ఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారని సునీత అన్నారు.

# ప్రతిష్ట దెబ్బతీసేందుకు ఫలించని కుట్రలు

❖ సీమకే వన్నె తెచ్చిన ఎస్‌డిజిఎస్ కళాశాల



ఎస్‌డిజిఎస్ కళాశాల

హిందూపురం, నవంబర్ 25 ప్రభాతవార్త

రాయలసీమలోనే విద్యారంగానికి వన్నెతెచ్చిన హిందూపురం ఎస్‌డిజిఎస్ కశాళాల చదువుల తల్లి సిగలో అలంకరణగా శోభిల్లుతోంది. హిందూపురం ప్రాంతంలో దాదాపు ప్రతి ఇంటిలో గ్రాడ్యుయేట్స్ వున్నారు అంటే ఆ ఘనత మొట్టమొదటగా ఇదే కళాశాలకు చెందుతుంది అని చెప్పడం అతిశయోక్తికాదు. ఎంతో ఘనకీర్తిని గడించిన ఎస్‌డిజిఎస్ కళాశాల ప్రతిష్టను దెబ్బతీసేందుకు కొందరు చాలాకాలంగా చేసిన కుట్రలు, కుత ంత్రాలు అన్ని ఇన్ని కావనే చెప్పవచ్చు. తాము ఒక్కటే కాదు సమాజంలో అందరూ కూడా ఆర్థికంగా వృద్ధి చెందాలంటే విద్య ఒక్కటే చక్కటి మార్గమని బావించిన ఆనాటి ఆర్యవైశ్యులు ఎంతో మహదాశయంతో ఈ కళాశాలను నిర్మించగా ఈ తరం వారు కూడా అదే బాటను కొనసాగిస్తూ తమ వంతు సమాజ సేవ బాధ్యతను విజయవంతంగా నిర్వర్తిస్తున్నారు. అయితే ఇది సహించని కొందరు కళాశాలకు చెడ్డ పేరు తేవాలని దుష్ప్రచారం చేస్తూ విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన విషయం తెలిసిందే. అయితే ఇక్కడికి విచారణకు వచ్చిన అధికారులకు అవి ఫేక్ నిర్ధారణ అయినట్లు సమాచారం. కుత్సిత బుద్ధితో వారు చేసిన అసత్య ఆరోపణల వెనుక చిల్లర రాజకీయాలు, బ్లాక్ మెయిల్ పోకడలు వున్నట్లు కూడా ఆరోపణలు వున్నాయి. కళాశాలలో ఏదో జరిగిపోయింది. మరేదో జరగబోతోందని గజినీ మహమ్మద్ దండయాత్రల వలే విఫలయత్నాలు చేశారని వారిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆరోపణలను విచారణ చేసేందుకు కళశాలకు వచ్చిన విద్యాశాఖ ఉన్నతాధికారులకు తగిన ఆధారాలను చూపడంతో తమకు వచ్చిన ఫిర్యాదుల్లో నిజంలేదని నిర్ధారణ చేయడం విశేషం. అయితే కుట్రదారులకు వత్తాసు పలికిన ఒక ప్రజాప్రతినిధి తాను ఇక్కడి నుండి పోయే సమయంలో పశ్చాత్తాపంతో అంతర్మధనం చెందినట్లు తెలిసింది. కాగా రెండు నెలల క్రితం విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, స్థానిక వైసిపి ఇన్‌చార్జ్ దీపికవేణురెడ్డిలు స్థానిక కళాశాలకు వచ్చి నూతన ల్యాబ్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఎంతో క్రమశిక్షణగా, సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా వున్న ఎస్‌డిజిఎస్ కళాశాలను చూసి మంత్రి పెద్దిరెడ్డి ప్రత్యేకంగా ప్రశంసించడం గమనార్హం. అంతేకాకుండా కళాశాలలో వసతులు, విద్యార్థులు, యాజమాన్యం పర్యవేక్షణ బేష్ అని కొనియాడారు. మంత్రి మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఏ సమస్య వచ్చినా తాము అండగా వుంటామని, కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని పెద్దిరెడ్డి హామి ఇవ్వడం విశేషం. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా డిగ్రీ యోగా ట్యాలీ, జిఎస్‌టి ప్రోగ్రాం, క్రీడల్లో కళాశాల మేనేజ్‌మెంట్ ప్రత్యేక దృష్టి పెట్టడంతో యూనివర్సిటీ స్థాయిలోనే అత్యుత్తమ ఫలితాలను సాధించింది. ఎన్‌సిసి క్యాడెట్లు ఢిల్లీ పెరేడ్‌లో ప్రదర్శన ఇచ్చారు. స్థానిక ఎంబిఎ విద్యార్థులకు మరింత ఉత్తమ విద్యా బోధనకు గాను బెంగుళూరుకు చెందిన ప్రముఖ ఎంబిఎ కళాశాలతో ఒప్పందం ఏర్పాటు చేశారు.

# ఆర్య ఈడిగ సంఘం అభివృద్ధికి కృషి

❖ ప్రతి ఏటా సొంతంగా రూ.లక్ష ❖ వెల్లడించిన నూతన అధ్యక్షుడు ఆర్.శేఖర్‌గౌడ్



నూతన అధ్యక్షున్ని అభినందిస్తున్న దృశ్యం



నూతన కార్యవర్గం



ఆర్థిక సాయం అందిస్తున్న అధ్యక్షులు శేఖర్‌గౌడ్, తదితరులు

హిందూపురం, నవంబర్ 25 ప్రభాతవార్త

ఆర్య ఈడిగ గౌడ సంక్షేమ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన రామకృష్ణప్ప శేఖర్‌గౌడ్ వెల్లడించారు. స్థానిక ఈడిగ ప్యాలెస్‌లో శనివారం జరిగిన సమావేశానికి హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల నుండి భారీ సంఖ్యలో ఈడిగ కులస్తులు తరలివచ్చారు. సంఘం సీనియర్ నేత జి.రామకృష్ణప్ప నేతృత్వంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో విద్యావంతులైన యువకులను నూతన కార్యవర ్గంగా ఎన్నుకుని ఇతర కుల సంఘాలకు ఆదర్శంగా నిలిచారు. కుల సంఘాలు అంటే ఆధిపత్యం కోసం కాదని, అందరినీ ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయడమే అసలైన బాధ్యత అనిపించేలా ఐక్యతతో సమావేశం నిర్వహించారు. నూతన అధ్యక్షుడు శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం దశాబ్దాలుగా చేసిన కృషిని నిలబెట్టి వారి స్ఫూర్తితో ముందుకు వెళతామన్నారు. ఒకనాడు చదువు అంటేనే ఏమిటో తెలియని కులస్తులను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని సాంకేతిక విద్యకు ఆర్థిక సాయం అందించారని సంఘం పెద్దలను కొనియాడారు. తాను, తన కుటుంబం సభ్యులు ప్రతి ఏటా లక్ష రూపాయలు ఈడిగ సంఘం అభివృద్ధి కోసం విరాళంగా ఇస్తామని ప్రకటించారు. తన ఐదేళ్ల పదవీకాలంలో ప్రతి ఏటా ఇస్తానన్నారు. సమావేశంలో పలువురు ప్రసంగించారు. తదుపరి నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా శేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా గురుప్రతాప్‌గాంధీ, కిరణ్‌కుమార్, కార్యదర్శిగా వినయ్, సంయుక్త కార్యదర్శిగా సర్పంచు తిరుమలేష్, ప్రచార కార్యకర్తగా లక్ష్మీపతిగౌడ్, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా ఆదిమూర్తి, ముఖ్య సలహాదారులుగా జి.రామకృష్ణప్ప, వెంకటనారాయణ, దేవేంద్రప్ప, పుల్లారెడ్డి, కౌన్సిలర్ మల్లికార్జునగౌడ్, నారాయణస్వామి వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా తాజా మాజీ అధ్యక్షుడు పుల్లారెడ్డి చేసిన సేవలకు గుర్తుగా ఘనంగా సత్కారం చేశారు. అదేవిధంగా నూతన కమిటీని వారి కుటుంబసభ్యులచే సన్మానించారు. అనంతరం 5 మంది పేద విద్యార్థుల చదువు కోసం 5.50 లక్షల ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌మాజీకౌన్సిలర్ హరినాథ్‌గౌడ్, వైసిపి యువజన రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, బిసి సంక్షేమ సంఘం నాయకులు శ్రీకాంత్‌గౌడ్, సూర్యనారాయణగౌడ్, బాలంపల్లి సూర్యనారాయణ, లేపాక్షి అంజనప్ప, తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరైన ఉన్నం హనుమంతరాయ చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త**



నవ వధువరులను ఆశీర్వదిస్తున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి తదితరులు

పట్టణానికి చెందిన కోదండ రామ్ ఆహ్వానం మేరకు కోట పట్టాభిరామస్వామి ఆలయంలో జరిగిన వారి అన్నకుమారుడు రామబ్రహ్మ వెడ్స్ మానసల వివాహ రిసెప్షన్ వేడుకకు టిడిపి ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, సీనియర్ నాయకుడు చౌళం మల్లికార్జున, మఆజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు బోర్డు మెంబర్ అర్‌జి శివశంకర్, మాజీ సర్పంచులు గాజుల శ్రీరాములు, కొత్తపల్లి గోవిందరెడ్డి, మాజీ అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందరాజులు, గడ్డం రామాంజినేయులు, పాలబండ్ల రామన్న, మ ల్లిపల్లి నారాయణ, నారాయణ, క ఒండయ్యచౌదరి తదితరులు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.

# రిసెప్షన్ వేడుకల్లో బోయ తిప్పేస్వామి

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త**



నవ వధువరులతో బోయ తిప్పేస్వామి

పట్టణంలోని కోట వీధిలో పట్టాభి రామస్వామి దేవాలయం జరిగిన కోదండపాణి కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకల్లో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి హాజరై నవ వధువరులను ఆశీర్వదించారు.

# ఘనంగా అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త**



స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

స్త్రీల పట్ల గౌరవం కలిగి ఉండండి, సెలిన చౌదరి, దిశ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా కార్యదర్శి, మ ధర్‌థెరిస్సా మహిళా సంఘం అధ్యక్షురాలు అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక చల్లా కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేయబడిన కార్యక్రమంలో చల్లా సెలిన చౌదరి ప్రసంగిస్తు స్త్రీ అమ్మగా వెలుగులు పంచేది, భార్యగా సమస్తము భరించేది, చెల్లిగా కరిగిపోయేది, అక్కల త్యాగం ఇలా స్త్రీ పాత్ర చాలా గొప్పదని ఇంటికి వెలుగు ఇల్లాలు అని ఎప్పుడో పెద్దలు అన్నారని, అలాగున ఆడవాళ్లను హింసించడం, చంపడం చట్ట రీత్యా నేరమని, భ్రూణ హత్యలు మహా పాపమని, ఇలాంటివి మానుకొని ప్రేమతో స్త్రీలను పది కాలాల పాటు బ్రతికించుకుందమని సూచించారు. రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి కూడా మాట్లాడుతూ.. స్త్రీ ఔనత్యాన్ని గురించి తెలిజేశారు. కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, జర్నలిస్టు లింగప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి, టీచర్ ప్రెస్కిల్లా రోజ్లీ రాజేష్ పాల్గొన్నారు.

# అక్రమ కర్ణాటక మద్యం స్వాధీనం

**లేపాక్షి, నవంబర్ 25 ప్రభాతవార్త**

మండలంలోని గొంగటిపల్లి గ్రామానికి చెందిన సోమశేఖర్ అనే వ్యక్తి నుండి 85 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ గోపి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు గొంగటిపల్లి గ్రామానికి చెందిన సోమశేఖర్ సోమిరెడ్డిపల్లి క్రాస్‌లో గత కొంతకాలంగా అక్రమ మద్యం అమ్ముతున్నట్లు సమాచారంతో ఎస్ఐ గోపి ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించారు. ఈనేపథ్యంలో సోమశేఖర్‌నుండి 85 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# చెక్కభజన కార్యక్రమానికి వైకాపా నాయకుడు ఆర్థికసాయం

**లేపాక్షి, నవంబర్ 25 ప్రభాతవార్త**



విరాళం అందచేస్తున్న దృశ్యం

మండలంలోని నాగేపల్లి గ్రామానికి చెందిన వైసిపి జిల్లా కార్యవర్గసభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి నాగేపల్లిలో నిర్వహించిన శ్రీరామభజన గజ్జలపూజ కార్యక్రమానికి 5,116 రూపాయల ఆర్థిక సహకారం అందచేశారు. ఈ సందర భ్ంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మరుగునపడిన పోతన్న చెక్కభజన వంటి కార్య క్రమాలను ప్రోత్సహించేందుకు ఆర్థిక సహకారం అందచేస్తున్నట్లు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగేపల్లి గ్రామ పెద్దలకు 5,116 రూపాయలను అందచేశారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి..

**ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలి... సర్పంచ్ వన్నూరమ్మ.**

**కణేకల్లు, నవంబర్ 25 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ వన్నూరమ్మ.

ఆడవారు అభివృద్ధి చెందాలంటే ముందుగా బాల్యవివాహాల అరికట్టాలని, పిల్లలను ఉన్ననత చదువులఉ చదివించాలని ఎర్రగుంట సర్పంచ్ వన్నూరమ్మ అభిప్రాయపడ్డారు. కణేకల్లు క్రాస్ ఆర్డీటి ఫీల్డ్ కార్యాలయం నందు అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినం ప్రోగ్రామ్ ఆర్డీటి సంస్థ వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ముఖ్య అథితులుగా మడకశిర రీజియన్ డైరెక్టర్ శ్మల్లికార్జున మరియు ఎర్రగుంట సర్పంచ్ వన్నూరమ్మ దంపతులు హాజరైయారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్‌డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 25వ తేదీన అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినం దేశవ్యాప్తంగా జరుపుకుంటామని తెలిపారు. మహిళలు, సమాజంలో ఎన్నో అవమానాలకు, హింసలకు, వివక్షతకు గురిఅవుతున్నారన్నారు. ముందుగా మన కుంటుంబంలో మార్పు రావాలని, ప్రతి కుటుంబంలో భార్యాభర్తలు ఇద్దరు సమానమేనని, ఒకరికొక్కరఉ గౌరవించుకోవాలని తెలిపారు. ఎర్రగుంట సర్పంచ్ వన్నూరమ్మ మాట్లాడుతూ ముఖ్యంగా బాల్య వివాహాలను అరికట్టాలని, ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, ఆడ, మగ తేడా లేకుండా సమానంగా చైడాలని, అప్పుడే మహిళల్లో ఆత్మశైర్యం ఏర్పడుతుందని చెప్పారు. ఆడపిల్లలన్ని ఉన్నత చదువులు చదివించాలని అప్పుడే వరకట్నాలు తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోషియల్ ఆక్షన్ టింలీదర్లు, ఎస్‌టిఎల్ అనిల్‌కుమార్, చంద్ర, వెంకటేశులు, ఈశ్వర్, మహిళా పోలీస్ దనూష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటల పోటీలో పాల్గొని గెలుపొందిన వారికి ఆర్‌డి మరియు సర్పంచ్ వన్నూరమ్మ దంపతుల చేతుల మీదుగా బహుమతులు అందించారు.

# యూటిఎఫ్ నూతన కమిటి ఎంపిక

**డి.హిరేహాళ్ నవంవబరు 25 ప్రభాతవార్త**

డి.హిరేహాళ్ మండల యూటిఎఫ్ నూతన కమిటీ ఎంపిక జరిగినట్లు మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు తెలిపారు. శనివారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ప్రాంగణంలో యుటిఎఫ్ మండల స్థాయి విస్తృత సమావేశం నిర్వహించి మండల నూతన కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని ఆయన ప్రకటన ద్వారా చెప్పారు. గౌరవాధ్యక్షులుగా టి.హనుమంతప్ప, అధ్యక్షులుగా ఆర్.మోహన్‌బాబు, ప్రధానకార్యదర్శిగా జిరామాంజనేయులు, సహాధ్యక్షులుగా రామచంద్రప్ప, ఎ.కుసుమావతి, మండల కోశాధికారిగా బి.వన్నూరుప్ప, మండల కార్యవర్గ సభ్యులుగా పి.తిప్పేస్వామి, పి.దివాకర్, ఎల్.లోకాభిరాముడు, జిల్లా సహాయ ప్రతినిధులుగా హరి. రాధా. రాణి, కరీం, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా వెంకోబరావు, ఆడిట్ కమిటీ సభ్యులుగా జయసింహ, స్వామినాథరెడ్డి లుగా ఎంపికైనట్లు ఆయన తెలిపారు. నూతన కమిటీ ఎన్నికల పరిశీలకులుగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు వ్యవహరించారని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆటలపై సూర్తిని నింపుదాం

**డి.హిరేహాళ్ నవంబరు 25 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న కన్వీనర్ వన్నూరుస్వామి

ఆడుదాం ఆటలు ఆంధ్ర కార్యక్రమంను విజవంతంగా సాగించి యువకుల్లో వ్యాయామంపై స్ఫూర్తి నింపాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి పిలుపునిచ్చారు. శనివారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎం.భాస్కర్‌బాబు తో కలసి ఎంఈఓ-2 నిర్వహించిన ఆడుదాం ఆటలు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా యువకులు, ద్యార్థుల్లో దేహదారుఢ్యమైన వ్యాయామాలపై ఉత్సాహాన్ని పెంపొందించి ఆటలపై దృష్టిని మళ్ళించేలా మండల పరిధిలోని ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు సంకల్పంతో ముందుకొచ్చి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన శిక్షణ నివ్వాలని ఆయన ఈసందర్భంగా కోరారు. ఆడుదాం ఆటలు కార్యక్రమంను ప్రభుత్వం డిసెంబరులో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనుందని ఆటలు దైనందిన జీవితంలో ఒక బాగమన్న విషయాన్ని అందరికి ఆటలతో తెలిసేలా వ్యాయామ ఉపాధ్యాయులు చేయూతనివ్వాల్సిన అవసరముందన్నారు. ఎంపీడీఓ, వ్యాయామ ఉపాధ్యాయుడు రామాంజనేయులు మాట్లాడుతూ ఆడుదాం కార్యక్రమంలో నిర్వహించే వివిధ రకాల ఆటలు, విధి, విధానాలు, మండల పరిధిలో అర్హులైన ఆగాళ్ళు, రిజిస్ట్రేషన తదితర అంశాలపై సమావేశంలో మాట్లాడారు. ఆటగాళ్ళు వలంటీర్లను సంప్రదించి ఆడే ఆటలు వివరాలు తెలియ పరచి రిజిస్ట్రేషన్ చేయించుకుని సహకరించాలని సూచించారు. ఈ సమావేశంకు మండల పరిధిలోని ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది వలంటీర్లు పాల్గొన్నారు.

# నూతన శౌచాలయ ప్రారంభోత్సవం..

**రాయదుర్గం, నవంబర్ 25 ప్రభాతవార్త:**



చెట్లను నాటుతున్న ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి.

స్థానిక కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నూతన సౌచాలయం ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపిఐఐసి ఛైర్మెన్, శౌచాలయ నిర్మాణ దాత మెట్టు గోవిందరెడ్డి ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఛైర్మెన్ ముఖ్యఅథిగా హాజరైయారు. ఈ సందర్భంగా ఆయన చేతులమీదుగా నూతన శౌచాలయం ప్రారంబించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రఘురామమూర్తి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కళాశాలలో అమ్మాయిలు 600కు పైగా ఉన్నారని, అర్ధాంతరంగా నిర్మాణ దశలో ఆగిపోయిన అమ్మాయిల టాయిలేట్స్ కొరకు తన సొంత నిధులు రూ.3.50లక్షలు వెచ్చించి సహృదయంతో నిర్మాణము ముగించిన దాత మెట్టు గోవిందరెడ్డిని కళాశాల ఎప్పటికి మరవరాదని, వారికి కళాశాల తరుపున, విద్యార్థుల తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి ప్రసంగిస్తూ తన చిన్ననాటి స్థితిగతులను పేదరికాన్ని చదవడంలో ఉన్న ఇబ్బందులను, శ్రమతో కూడిన తన బాల్య జీవితాన్ని తన తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు చేసుకున్నారు. 1972లో రూ.50ఉద్యోగంతో తన జీవితం ప్రారంభమైందని, అనతి కాలంలోనే శ్రమించడం వల్ల రూ.20వేల జీతానికి చేరుకుందని, ఆ తర్వాత పనిచేసిన కంపెనీ వదిలేసి చాలెంజ్‌గా తీసుకుని సొంతంగా వ్యాపారం చేసి ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. కష్టపడడం అనే విషయాన్ని ఒకస్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ అడిగిన విధంగా కళాశాలకి ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి గదుల నిర్మాణానికి సహాయం చేయడానికి వెనుకాడనని మీరు కూడా భాగస్వాములై మీ కాంట్రిబ్యూషన్‌ని అందజేయాల్సిందిగా విద్యార్థిని విద్యార్థులను కోరారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం పోటీల్లో విజేతలైన వారికి మెట్టు గోవిందరెడ్డి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, మున్సిపల్ మాజీ ఛైర్మెన్ ఉపేంద్రారెడ్డి, రామాంజినేయులు, ఉడేగోళం సర్పంచ్ భర్త ఉలిగప్ప, బసవరాజు, శివ, మున్సిపాలిటి కౌన్సిలర్లు నజీర్, శ్రీనివాసులు, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనసేనకు పెరుగుతున్న ఆదరణ... మండల కన్వీనర్ రవికుమార్.

**కణేకల్లు, నవంబర్ 25 ప్రభాతవార్త:** : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిస్వార్థంగా తన సొంత డబ్బులతో ప్రజలకు చేస్తున్న సేవను చూసి ప్రజల్లో జనసేన పార్టీకి ఆదరణ లభిస్తుందని మండల కనీన్వనర్ అనిల్‌కుమార్ అన్నారు. ఆయన శనివారం మండల వ్యాప్తంగా జనసేన సభ్యత్వం తీసుకున్న వారికి కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కనీన్వనర్ రవికుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ కోసం అహర్నిశలు పోరాడుతున్నామన్నారు. నేటికి సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారికి న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగిస్తున్నామన్నారు.



జనసేన బ్రోచర్లను అందిస్తున్న జనసేన నాయకులు.

# సత్యనారాయణ స్వామి పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు

**అమరాపురం,నవంబర్ 25,ప్రభాతవార్త:**



సన్మానం చేస్తున్న దృశ్యం

సత్యసాయి జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కరిదాసనహట్టి కాంత రాజు ఎస్ఐ భాగ్యమ్మ ఇంట్లో జరిగిన సత్యనారాయణ స్వామి పూజ వేడుకల్లో శనివారం పాల్గొన్నారు. బెంగళూరులో జరిగిన ఈ వేడుకల్లో ఎస్ఐ కుటుంబ సభ్యులు కాంత రాజును ఘనంగా సన్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో హెక్టర్ బేవరేజ్ కంపెనీ యజమాని చిత్తయ్య పూర్ణిమ యాదవ్, సిద్దేశ్, హిరేతుర్తి పురుషోత్తం యాదవ్, చిత్తయ్య, జగన్నాథ్, సిద్దేశ్ రథమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పాలకుడు జగన్‌మోహన్‌రెడ్డి

**- సంక్షేమం అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారు**

**- అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందిస్తున్న సీఎం**

**గుమ్మఘట్ట, నవంబర్ 25 ప్రభాతవార్త**



ఏపికి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలకుడుగా ఉన్నటు వంటి ఏకైక ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని గ్రీవెన్స్ అధ్యక్షులు మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. శనివారం కలుగోడు గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డు ఆవిష్కరణ చేసి ఏపికి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో వైసీపీ జెండాను ఎగురవేసి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా గ్రామ వార్డు సచివాలయాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలు రైతు భరోసా కేంద్రాలు విద్యాలయాలలో నాడునేడు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు నాలుగున్నర సంవత్సర కాలంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రణాళికను వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలనేది జనాలకి తెలుసు రాబోయే రోజుల్లో వైఎస్‌ఆర్‌సిపి పార్టీని ఆశీర్వదించి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి స్థానంలో మరొకసారి ఆసీనులుగా చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో ప్రజల సొమ్మును ప్రజలకు అందకుండా అభివృద్ధి సంక్షేమం, టిడిపి కార్యకర్తలకు జన్మభూమి కమిటీలకే పరిమితమైనది అని మండి పడ్డారు. మరొకసారి మభ్య పెట్టించడానికి కళ్ల బిల్లు మాటలు చెప్పి ప్రతి ఇంటికి ఓ ట్ల కోసం టిడిపి నాయకులు, కార్యకర్తలు వస్తారు. వారి మాటలను నమ్మవద్దండి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంత్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బిటిపి గోవిందు మాజీ జడ్పిటిసి వన్నప్ప, ఈఓఆర్డి సురేష్‌బాబు కలుగోడు లక్ష్మీకాంత్‌రెడ్డి సర్పంచులు ఉమేష్‌రెడ్డి, రమేష్ రాజేష్, ఎంపిటిసిలు రైతు సంఘ అధ్యక్షులు నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు కెఎం రాజు, బిటిపి సచివాలయ కన్వీనర్ వన్నూరు స్వామి సచివాలయ సిబ్బంది వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు నూతిమడుగు విద్యార్థిని ఎంపిక

**కంబదూరు,నవంబర్ 25,ప్రభాతవార్త:**



సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని

మండలం నూతిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఆశ బేగం అనే విద్యార్థిని రేపు నెల చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో జరిగే జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యయుడు రాజశేఖర్‌రెడ్డి, పీడిలు చిత్ర ఓబులేసు, సంజీవ రాయుడు శనివారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఈ నెల గుంటూరులో జరిగిన అండర్-14 సాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించి జాతీయ స్థాయి పోటిలకు ఎంపికైనట్లు వెల్లడించారు. విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.

# చేనేత కులాల ఐక్యతకు అందరూ సహకరించండి

**- చేనేతల సమస్యల పరిష్కారానికి నడుము కట్టి పోరాటాలు చేద్దాం**

**ధర్మవరం,నవంబర్ 25,ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

చేనేత కులాల ఐక్యతకు అందరూ సహకరించాలని, చేనేతల సమస్యల పరిష్కారానికి నడుము కట్టి పోరాటాలను ఉధృతం చేస్తామని ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బండారు ఆనంద ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు ఈ.శివప్రసాద్, జాతీయ మహిళా నాయకురాలు జయశ్రీ, జాతీయ కమిటీ సభ్యులు పిల్లలమర్రి నిగేశ్వరరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడిపల్లి రాజాలు తులిపారు. ఈ సందర్భంగ పట్టణంలోని సెమినారాయణ స్వామి దేవాలయంలో శనివారం అఖిల భారత చేనేత కుల సంఘాల సమైక్య ఆధ్వర్యంలో చేనేత కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. తొలుత నాయకులు కదిరి గెట్‌వద్ద గల చేనేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించి బైక్ ర్యాలీ ద్వారా సెమినారాయణ స్వామి దేవాలయానికి చేరుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బండాలు ఆనంద ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు శివప్రసాద్ పలువు చేనేత సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోనే చేనేత పరిశ్రమ నేడు వివిధ రాజకీయా పార్టీల వలన కనుమరుగయ్యే అవకాశం ఏర్పడిందని, తిరిగి పున: చేనేత వృత్తిని కాపాడుకునేందుకు ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించామని తులిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పట్టు చీరల వ్యాపారి సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి, గౌరవ అధ్యక్షులు పోలా వెంకట రమణ, పోలా ప్రభాకర్, గిర్రాజు నగేస్, గిర్రాజు శివ, గిర్రాజు నాగరాజు, గడ్డం పార్థసారథి, చంద్రశేఖర్, జక్కా చిన్న శింగరయ్య, గడ్డం శ్రీనివాసులు, రంగన అశ్వర్థనారాయణ, రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శేషయ్య, రాష్ట్ర హస్తకళ కార్పొరేషన్ బడిగింజల చంద్రమౌళి, రాష్ట్ర దేవాంగ అధ్యక్షులు డీకె నాగరాజు, రాష్ట్ర తొగాట వీర చత్రీయ మహిళా అధ్యక్షులురాలు శ్రీలతతో పాటు చింతా శ్రీనివాసులు, కృష్ణమూర్తి, మహేష్, బండారు ఆదినారాయణ, పరిసే సుధాకర్, ముక్తాపురం అజయ్, కోనేటి వెంకటేస్, సరోజే కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చెట్లు నాటిన విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు

**పుట్టపర్తి, నవంబర్ 25, ప్రభాతవార్త**



గ్రీన్ భారత్ సొసైటీ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం పుట్టపర్తి మండల విద్యాశాఖ అధికారులు ఖాదర్‌వలి, బి.ప్రాద్, వైఎస్‌ఆర్‌టిఎఫ్, పిఆర్‌టియు, యుటిఎఫ్, ఎపిటిఎఫ్ యూనియన్‌నాయకులు కలసి చెట్లు మండల వనరుల కేంద్రం చుట్టూ చెట్లు నాటారు. కార్యాలయం ఆవరణంలో పచ్చదనం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఎన్.రజనీకాంత్ రెడ్డి, ఎపిటిఎఫ్ జిల్లా నాయకులు శివకుమార్, ఎపిటిఎఫ్ మండల అధ్యక్షులు కె.హరిప్రసాద్, ఎంఆర్‌సి సిబ్బంది రవి, హరి, శివకందుకూరి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న దృశ్యం

# చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

**-బాస్కెట్‌బాల్ ఓపెన్ టోర్ని ప్రారంభోత్సవంలో యుపీఎస్ సీఐ యం.తిమ్మయ్య**

**ఉరవకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త**



ముఖ్య అతిథి యుపీఎస్ సీఐ యం.తిమ్మయ్యను సత్కరిస్తున్న దృశ్యం

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ యం.తిమయ్య అన్నారు. పట్టణంలోని ఎస్.కె. ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా వైదానంలో శనివారం ఉరవకొండ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాస్కెట్ బాల్ ఓపెన్ టోర్ని జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ప్రారంభ సమావేశంలో సీఐ యం.తిమ్మయ్య మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని క్రీడాస్ఫూర్తిని చాటిచెప్పాలన్నారు. ఈ టోర్నమెంట్‌కు ఉమ్మడి అనంతపురంతోపాటు అన్నమయ్య జిల్లాల నుండి బాస్కెట్‌బాల్ జట్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం బాషా, చిన్నహోతూరు జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం షాహీన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రసాద్‌రెడ్డి, బాస్కెట్ బాల్ అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ బాలికల గురుకులంలో దోమల నివారణ చర్యలు

**ఉరవకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త**



దోమల నివారణ మందును పిచికారి చేయిస్తున్న దృశ్యం

పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీ లోగల డా॥బి.ఆర్. అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో దోమల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టారు. గురుకులంలో ఇటీవల వైరల్ ఫీవర్స్ అధికమవుతున్న నేపథ్యంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి బృందం గురుకులంలోని విద్యార్థినుల నివాస గదుల్లో ఐఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా మిలాథిన్ డబ్ల్యూడీపీ 25శాతం పౌడర్‌ద్రావణాన్ని పిచికారిచేయించారు. ఈసందర్భంగా భక్తుల కోదండరామిరెడ్డి మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల కారణంగా వైరల్, దోమ కాటువల్ల జ్వరాలు వస్తున్నాయని వాటి నివారణకు విద్యార్థినులు జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సునీత, వైస్ ప్రిన్సిపాల్ జయమ్మ, స్టాఫ్ నర్సులు బ్యూలా ఉదయకుమారి, సుజాత, ఆరోగ్య కార్యదర్శి రాఘవేంద్ర, లైబ్రేరియన్ కుళ్లాయమ్మ, సిబ్బంది కవిత, రమాదేవి, శ్రీవాణి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# యుపీఎస్ సీఐ యం.తిమ్మయ్యకు ఘన సన్మానం

**ఉరవకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త**



అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ యం.తిమ్మయ్యను సన్మానిస్తున్న దృశ్యం

ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ నూతన సీఐ యం. తిమ్మయ్యను శనివారం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అభిమానులు ఘనంగా సన్మానించారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన వారు సీఐకు శాలువాకప్పి పూలమాలతో సన్మానిం చారు. శాంతిభద్రతల పరిరక్షణకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత సీడీపీఓ యం.రామాంజినమ్మ, యం.రామాంజినేయులు, యం.వన్నప్ప, కటికెల అంజి, ఆమిద్యాల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా ముగిసిన ధర్మప్రచార వారోత్సవాలు

**-చివరిరోజు ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

**ఉరవకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త**



శ్రీదేవి, భుదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తుల వద్ద పూజల్లో పాల్గొన్న కళాకారులు

హిందూ ధర్మ పరిరక్షణ, వ్యాప్తి కోసం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యం లో ఈనెల 18వ తేదీ నుండి మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహుని సన్నిధిలో ప్రారంభమైన ధర్మప్రచార వారోత్సవాలు స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం కార్తీక త్రయోదశి శనివారం కన్నుల పండువగా ముగిసాయి. చివరిరోజు ఉదయం ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ పర్యవేక్షణలో అర్చకులు, కళాకారులు ప్రధానాలయంలో లక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్‌కు, కళ్యాణ వేదికలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతపురం ఇస్కాన్ మందిరంకు ఛైర్మెన్ దామోదర గౌరంగాదాస్ ఆధ్వర్యంలో కూచిపూడి మాస్టర్ బి.దివ్య భవాని బృందం చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. చిన్నారులు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ముగింపు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎంపీపీ యం.నరసింహులును సన్మానించిన వైసీపీ నాయకులు

**ఉరవకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త**



నూతన ఎంపీపీ యం.నరసింహులును సన్మానిస్తున్న వైసీపీ నాయకులు

ఉరవకొండ నూతన మండలాధ్యక్షులు యం.నరసింహులును వైసీపీ మండల నాయకులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ యం.నరసింహులుకు శాలువాకప్పి పూలమాలతో సన్మానించి జ్ఞాపికలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు కొకుంట్ల వసంతమ్మ, డప్పు కళాకారులు హనుమంతు, హనుమంతరాయుడు, వడ్డే భీమేష్‌బాబు, వడ్డే ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

03ATP25_03ATP25.qxd 25-11-2023 PM 10:52 Page 1



## తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- పలు డివిజన్లలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ



బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యాలు

**అనంతపురం అర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీతోనే నగరాభివృద్ధి సాధ్యమవుతుందని అనంతపురం అర్బన్ టిడిపి శ్రేణులు పేర్కొన్నారు. శనివారం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆదేశాల మేరకు నగరంలోని 50, 12, 28, 42, 43తోపాటు నాలుగు పంచాయితీల్లో భవిష్యత్తుకు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి గ్యారెంటీ బాండ్లను అందించారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు ఇంటింటికీ తిరిగి తేదేపా సూపర్ సిక్స్ పథకాలకు వివరించి, గ్యారెంటీ బాండ్లను అందించారు. పార్టీ అధికారంలోకి రాగానే ఈ పథకాలను అమలు పరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు వంకదారు వెంకటకృష్ణ, చిరోళ్ల రామాంజినేయులు, మాజీ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ల మురళీ, క్లస్టర్ ఇన్‌చార్జ్ వన్నూరప్ప, టైలర్ శీనా, ఇమ్రాన్, పద్మావతి, రామాంజినేయులు, మనోహర్ శ్రీనివాస్‌గౌడ్, దేవల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాంబాబుపై దాడికి పాల్పడ్డ వారిని శిక్షించాలి

- సగర యువసేన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నక్కా నారప్ప



**పామిడి, నవంబర్ 25 ప్రభాతావార్త**

విజయవాడ కనకదుర్గ దేవాలయ చైర్మెన్ కర్నాటి రాంబాబుపై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర సగర యువసేన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నక్కా నారప్ప డిమాండ్ చేశారు. కనకదుర్గ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తున్న చైర్మెన్ కర్నాటి రాంబాబుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర సగర యువసేన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నక్కా నారప్ప నేడొక ప్రకటనలో పేర్కొన్నారు. బిసి కులానికి చెందిన కర్నాటి రాంబాబు అభివృద్ధిని చూపి ఓర్వలేకనే ప్రత్యర్థులు ఆయనపై దాడికి పాల్పడ్డారని ప్రభుత్వం వెంటనే స్పందించి భద్రత పెంచాలని కోరారు. కర్నాటి రాంబాబుపై దాడి హేయమైన చర్యగా అభివర్ణిస్తూ హోం మంత్రి, డిజిపి స్పందించి దాడికి పాల్పడ్డ వారితో పాటు వారి వెనుక ఉన్నటువంటి వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షిస్తూ మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు.

## మంత్రి పర్యటనను అడ్డుకుంటాం



మాట్లాడుతున్న సిపిఐ నేతలు

**కూడేరు, నవంబర్ 25 ప్రభాతవార్త**

రైతు సమస్యలను పరిష్కరించకపోతే, ఈ నెల 27న మంత్రి ఉషాశ్రీ చరణ్‌ని అడ్డుకుంటామని సిపిఐ తాలూకా కార్యదర్శి జె.మల్లికార్జున అన్నారు. శనివారం సిపిఐ కార్యకర్తల సమావేశం కూడేరులోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో అన్ని మండలాలను కరువు మండలగా ప్రకటించాలని, నియోజకవర్గంలో బెలుగుప్ప మండలాన్ని కరువు మండలంగా ప్రకటించే తక్షణ చర్యలు చేపట్టాలని, రైతులకు జీవో నెంబర్ 5 ప్రకారం కాకుండా ఎకరాకు 50 వేల రూపాయలు ఇవ్వాలని, రైతు రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు 10 లక్షల వరకు ఇవ్వాలని, పంట వేయని రైతులకు ఎకరాకు 15వేలు ఇవ్వాలని, కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, డిమాండ్ చేశారు. తక్షణం రైతులకు రుణ విముక్తి కల్పించాలన్నారు. గత నాలుగైదు వేలుగా వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నకి, ప్రభుత్వం చేసింది. శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి మనోహర్, సీనియర్ నాయకులు, ముట్టాల శ్రీరాములు, సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ, రైతు సంఘం, మండల కార్యదర్శి రమణ, విశాఖ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు బలరాముడు తదితరులు, కమ్మూరు శాఖ కార్యదర్శి పాల్గొన్నారు.

## తైక్వాండోలో స్వర్ణ పతకం సాధించిన తితిక్ష




తైక్వాండోలో స్వర్ణ పథకం సాధించిన విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త**

నవంబర్ నెలలో 21వ తేదిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో స్థానిక అశోక్ నగర్‌లోని మినర్వా పాఠశాల విద్యార్థిని కె.తితిక్ష ఎనిమిదిదో తరగతి అండర్-14 లెవెల్స్ లో బంగారు పతకాన్ని సాధించింది. ఛాంపియన్స్ తైక్వాండో అకాడమీ ద్వారా జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైంది. తమ పాఠశాల విద్యార్థిని ఈ ఘన విజయాన్ని సాధించినందుకు పాఠశాల కరస్పాండెంట్ జి.భాస్కర్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలని, తద్వారా మ ఆనసికంగా, చురుకుగా ఉండి ఏ రంగంలోనైనా ముందుకు దూసుకుపోగలరని దేశానికి గొప్ప కీర్తి సాధించి పెట్టగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సోమవారం మండలంలో మంత్రి పర్యటన

- మండల ఎంపిపి ఎం.నారాయణరెడ్డి, మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి

**కూడేరు, నవంబర్ 25 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న మండల ఎంపిపి నారాయణరెడ్డి

కూడేరు మండల పరిధిలోని పి.నారాయణపురం గ్రామ సచివాలయం, ఆర్‌బికె హెల్త్ క్లినిక్, విద్యుత్ సబ్ స్టేషన్, వివిధ సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కానున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర్‌రెడ్డి, ఎంపి తలారి రంగయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, పి.నారాయణపురం గ్రామ సచివాలయ పరిధిలో సోమవారం, రాష్ట్ర స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, ఉరవకొండ నియోకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర్‌రెడ్డి, ఎంపి తలారి రంగయ్య, జడ్పి చైర్మన్ గిరిజమ్మ, పర్యటించనున్నారని ఎంపిపి నారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి విలేకరులకు తెలియజేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్బికె, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్, విద్యుత్ సబ్ స్టేషన్‌లను వారు ప్రారంభించనున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు ఈ అభివృద్ధి కార్యక్రమాలు భవనాల ప్రారంభోత్సవం జరుగుతుందని వారు తెలిపారు. కావున కూడేరు మండలంలోని వైఎస్ఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు సర్పంచులు ఎంపిటిసిలు ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ జగన్ అభిమానులు రైతులు ప్రతి ఒక్కరూ పేరుపేరునా పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

## హింస రహిత సమాజాన్ని నిర్మించుకుందాం

- ఐద్వా నాయకురాలు డాక్టర్ ప్రసూన



మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి



కార్యక్రమానికి హాజరైన నారాయణ కళాశాల విద్యార్థులు

**అనంతపురం అర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త**

మహిళలపై దాడులు, హింస పెరిగిపోయింది. ప్రభుత్వాలతోపాటు సమిష్టిగా హింస రహిత సమాజాన్ని నిర్మించుకుందామని ఐద్వా నాయకులు డాక్టర్ ప్రసూన అన్నారు. శనివారం సమాజంలో మహిళలపై జరుగుతున్న మింషను వ్యతిరేకిస్తూ ఐద్వా, ఎస్ఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో నారాయణ కళాశాలలో అంతర్జాతీయ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సెమినార్ నిర్వహించారు. ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి అధ్యక్షతన నిర్వహించిన సెమినార్‌కు ముఖ్య వక్తగా డాక్టర్ ప్రసూన హాజరై మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని తెలిపారు. జరుగుతున్న దాడులను వ్యతిరేకించాలన్నారు. ఐద్వారా ఆధ్వర్యంలో కళాశాలలో విద్యార్థులకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 25వ తేది నుంచి డిసెంబర్ 10వ తేది వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని, హింసలేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హింసలేని సమాజాన్ని నిర్మిద్దామని నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలందరూ గళం విప్పాలన్నారు. ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి మాట్లాడుతూ.. జిల్లాలో ఆత్మకూరు మండలం, తలుపూరు గ్రామంలో స్కూల్‌లో చిన్న పిల్లలపై ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తించినట్లు ఈ మధ్య కాలంలోనే వెలుగులోకి వచ్చిందన్నారు. ఆ ఉపాధ్యాయుడిని పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. ఆడపిల్ల అంటేనే ఇంటికి దీపమని పెద్దలు అంటుంటారని, అలాంటి దీపాన్ని ఆర్పేయాలని గత వారం క్రితం యరనాల కొట్టాలలో ఒక ఇంటిలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చాలా దారుణమైందన్నారు. వారిని కూడా అరెస్టు చేశారని తెలిపారు. ఇంటిలో పని చేసే మైనర్ బాలికపై అత్యంత క్రూరంగా ఆ ఇంటి యజమాని ప్రవర్తించారని తెలిపారు. ప్రస్తుతం మైనర్ బాలిక ఆసుపత్రిలో చికిత్స పొందుతోందన్నారు. ఇలా మహిళలపై జరిగే హింసను అరికట్టాలని డిమాండ్ చేశారు. చట్టాలు ఎన్ని ఉన్నా నిందితులు తప్పించుకునే దుస్థితి ఏర్పడిందన్నారు. మహిళలపై జరుగుతున్న దాడుల కేసుల్లో నింధితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు రామాంజినమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్, నగర అధ్యక్ష కార్యదర్శులు భీమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించిన అంబటిరాయుడు

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త**



గ్రంథాలయంలో క్రికెటర్‌ను సన్మానిస్తున్న సంస్థ చైర్మన్

జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు జిల్లా గ్రంథాల సంస్థ అధ్యక్షులు ఎల్ఎం. ఉమామోహన్‌రెడ్డి ఆయనకు పుష్పగుచ్చము ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ముందు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే అనంతపురం గ్రంతాలయం చాలా బాగుందని వారోత్సవాలు రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హరీష్ యాదవ్, మేయర్ వసీం, మాజీ గ్రంథాలయ అధ్యక్షులు ఎల్ఎం.మోహన్‌రెడ్డి, బాలనరసింహారెడ్డి, ఇతర వైఎస్ఆర్ ప్రముఖులు, గ్రంథాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ట్స్ అధ్యాపకునికి డాక్టరేట్

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త**



డిసి.సూరప్ప

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకుడిగా పని చేస్తున్న డి.సి.సూరప్ప శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ప్రొఫెసర్ బివి.రాఘవులు పర్యవక్షణలో ఇంప్లిమెంటేషన్ ఆఫ్‌ది రైట్ టు ఎడ్యుకేషన్ ఆర్ట్ 2009-ఎ స్టడీ ఆఫ్ ప్రైమరీ ఎడ్యుకేషన్ అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై పరిశోధన చేశారు. దీనిలో భాగంగా శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను అందజేశారు.

## అంబటి రాయుడును కలిసిన లోక్‌శెట్టి



అంబటి రాయుడుతో లోక్‌శెట్టి

**అనంతపురం కల్చరల్, నవంబర్ 25 ప్రభాతవార్త**

ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడును అనంతపురం విచ్చేసిన సందర్భంగా వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్రప్రధాన కార్యదర్శి తిరువీధుల లోక్‌శెట్టి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి సత్కరించారు. బుక్కరాయ సముద్రం మండలంలోని రోటరీ పురం గ్రామ సమీపాన ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్‌ఆర్‌ఐటి) కళాశాలలో శనివారం నిర్వహించిన ఫ్రెషర్స్‌డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంబటి రాయుడు హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, స్వగృహంలో అల్పాహార విందుకు విచ్చేసిన సందర్భంగా వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరువీధుల లోకేష్ శెట్టి కలిశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్మిడియెట్ పరీక్ష ఫీజు చెల్లించండి

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలోని 32 కెజిబివిలలో చదువుచున్న 993 మంది ఇంటర్మిడియెట్ మొదటి సంవత్సరం, 751 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు, 15 ఆదర్శ పాఠశాలల్లో చదువుచున్న 359 మంది ఇంటర్మిడియెట్ మొదటి సంవత్సరం, 314 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పబ్లిక్ పరీక్ష ఫీజులను చెల్లించడానికి రూ.16,34,250లను సంబంధిత పాఠశాలల బ్యాంకు ఖాతాల్లో జమచేయడం జరిగిందని సమగ్ర శిక్ష ఏపిసి జె.వరప్రసాదరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున సంబంధిత పాఠశాల ప్రధానాచార్యులు పరీక్ష ఫీజు నిమిత్తం జమా చేసి సొమ్మును వినియోగించుకుని ఇంటర్మిడియెట్ విద్యార్థుల పబ్లిక్ పరీక్షా ఫీజులను ఈ నెల 27వ తేదిలోగా చెల్లించాలని ఆదేశించారు.

## మైనర్ బాలికకు సంపూర్ణ న్యాయం చేయాలి

-న్యాయం జరగకపోతే పెద్దఎత్తున ధర్నాలు చేపడతాం




మాట్లాడుతున్న టిడిపి, జనసేన నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

**అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త**

మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దంపతులను వెంటనే శిక్షించాలని అఖిలపక్షం నాయకులు, ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సప్తగిరి సర్కిల్ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన నగర అధ్యక్షులు బాబురావు, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తార్, కాంగ్రెస్ నాయకులు ఇమాం, ముస్లిం మైనార్టీ సంఘం నాయకులు నిజాం, ఎంఐఎం శ్యామ్, యాంటీ కరప్షన్ ఫోర్స్ సరస్వతి మాట్లాడుతూ 12 సంవత్సరాల మైనర్ బాలిక పట్ల అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దంపతులు క్రూరంగా వ్యవహరించారని మండిపడ్డారు. తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మైనర్ బాలికకు కార్పొరేట్ వైద్యంతో పాటు 50 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఖాజా, హెల్పింగ్ హ్యాండ్స్ షబ్బీర్, ఎంఐఎం దాదు, మసూద్, యాంటీ కరప్షన్ ఫోర్స్ షఫీ, టిడిపి ముస్లిం మైనార్టీ సిటీ అధ్యక్షులు హాజీజ్, హ్యూమన్ రైట్స్ షఫీ, జనసేన నగర ప్రధాన కార్యదర్శులు దరాజ్‌బాష, హిమామ హుస్సేన్, హిద్దు పాల్గొన్నారు.

## వనమహోత్సవం నిర్వహణ ప్రాంగణం పరిశీలన



ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త**

రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలకు కావాల్సిన ఏర్పాట్లను శనివారం జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన బలిజ కులపెద్దలు పరిశీలించారు. భారీ ఎత్తున ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి రానున్న బలిజ కుటుంబసభ్యులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతులు ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఉదయం సోములదొడ్డిలోని తడకలేరు అశ్వత్థనారాయణ వనంలో పెద్దలు పర్యటించారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చే వారి కోసం పార్కింగ్, నీటి వసతి, కార్తీకదీపం వెలిగించడానికి అవసరమైన ప్రమిదలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. మహాశివునికి పాలాభిషేకం కార్యక్రమంలో ఆలయ ప్రాంగణంలో రద్దీ ఇబ్బంది పడకుండా ప్రత్యేకంగా వేదిక ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. భోజనాలు ఏర్పాటు చేసే ప్రాంతంలో పరిశుభ్రంగా వుండేందుకు ఆలయ ప్రాంగణాన్ని డోజర్లతో శుభ్రం చేసే పనులు ప్రారంభించారు. ప్రతి ఒక్క బలిజ కుటుంబం ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం అధ్యక్షులు పామురాయ్ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ యువజన విభాగం అధ్యక్షులు రమేష్, పున్నం విజయభాస్కర్, రవికాంత్ రమణ, బళ్లారి వెంకటరాముడు, లీగల్ సెల్ ఆది, పద్మజ, న్యాయవాది మురళి, సూరి, పసుపులేటి భారతి, కోనేటి సాయిప్రసాద్, కాపు రాక్స్ నేతలు ధృవ, రాజు, రవి, దండు శీన, పావురాల శేఖర్, రఘు, సోను, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బుక్కరాయసముద్రం దర్గా గంధము-ఉరుసు మహోత్సవం



బుక్కరాయ సముద్రంలో వెలసిన హజరత్ సయ్యద్ అలీషా చిస్టివుల్ ఖాద్రీ యరియు బీబీ మరియంబీ దైవ స్వరూపుల దర్గా

**అనంతపురం క్లాక్‌టవర్,నవంబర్ 25,ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం పరిధిలోని బుక్కరాయ సముద్రం మండల ప్రధాన కేంద్రంలో మత సామరస్యానికి ప్రతీకగా వెలసి యున్న హజరత్ సయంయద్ అలీషా చిస్తివుల్ ఖాదిరి మరియు బీబీ మరియంబీ దైవ స్వరూపుల గంధము ఉరుసు మహోత్సవ కార్యక్రమాలు ఈ రోజు ఆదివారం సాయంత్రం 7 గంటలకు బుక్కరాయ సముద్రం దర్గాలో అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు.బనగానపల్లెకు చెందిన హజరత్ సయ్యద్ షా అహ్మద్ బాద్ షా ఖాదిరి స్వామి వారి తనయులు సద్గురులు డా.హజరత్ సయ్యద్ హుస్సేన్ బాద్ షా ఖాద్రీ స్వామి వారి ఆధ్వర్యంలో ప్రతి ఏటా హిందూ,ముస్లిం సోదరులు సమైక్యంగా ఈ దైవకార్యాన్ని నిర్వహిస్తున్నరు.ఆదివారం రాత్రి గంధం పూల పల్లకి ఊరేగింపు దర్గా మసీదు నుండి ఫక్కీర్ల జల్సాలతో బుక్కరాయ సముద్రం పుర వీధుల్లో బయలుదేరి దర్గా షరీఫ్ చేరుకుంటుంది.అనంతరం దర్గా యందు ప్రత్యేక దైవ ప్రార్థనలు దువా నిర్వహిస్తారు.ఈ తర్వాత గంధం ఉరుసు సందర్భంగా దర్గా వద్ద అన్నదాన కార్యక్రమం జరుగుతుంది.హిందూ ముస్లింల ఐక్యతకు చిహ్నంగా నిలచి ఉన్న దర్గా ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బుక్కరాయసముద్రం దర్గా కమిటీ వేడుకల నిర్వాహకులు కోరారు.

## తాగునీటి సమస్యపై రోడ్డెక్కిన నాయకులు



ధర్నా చేస్తున్న వామపక్ష నాయకులు

**నార్పల రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త**

మండలంలోని బొమ్మలాటపల్లి మిట్టమీద వున్నటువంటి వికలాంగుల కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని వామపక్షాల నాయకులు శనివారం అనంతపురం - నార్పల ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్, సిపిఎం మండల కార్యదర్శి కుళ్లాయప్ప మాట్లాడుతూ వికలాంగుల కాలనీలో తాగునీటి సమస్యను అధికారులు ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. దీంతో రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. సమస్యల పరిష్కరించాలని లేనిపక్షంలో పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుధాకర్, సీనియర్ నాయకులు నాగరాజు, గోపాల్, సిపిఎం మండల కార్యదర్శి కుళ్లాయప్ప, చంద్రమౌళి, అమీరు, జోసెఫ్, సంజీవరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## టిప్పుసుల్తాన్ విగ్రహఏర్పాటుకు అనుమతి ఇవ్వరాదని వినతి



కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

**తాడిపత్రిఅర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త**

జిల్లాలో ఎక్కడ టిప్పుసుల్తాన్ విగ్రహఏర్పాటుకు అనుమతి ఇవ్వరాదని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమీషనర్ రవికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణాధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో కొంత మంది రాజకీయ నాయకులు కొంత మంది మత చాందస ముస్లిం యువకులను కలుపుకుని టిప్పుసుల్తాన్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. టిప్పుసుల్తాన్ ప్రజలను మతాలపరంగా విభజించి, వైశమ్యాలను సృష్టించి సమాజంలో పరమత ప్రజలను ఊచకోత కోసి నానా విధాలుగా హింసించారన్నారు. కొంత మంది రాజకీయ నాయకులు సమాజంలో లేని పోని ఘర్షణలను సృష్టించి మతసంతుష్టీకరణ ద్వారా లబ్ది పొందాలని ప్రయత్నిస్తున్నారన్నారు. భారతీయ జనతాపార్టీ ఏ మతానికి వ్యతిరేకం కాదని స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన అస్పుతుల్లాఖాన్, శాస్త్ర సాంకేతిక రంగంలో భారతదేశాన్ని ప్రపంచంలో ఉన్నత స్థానంలో నిలిపిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం లాంటి వారి విగ్రహాలను ఏర్పాటు చేసి సమాజానికి స్పూర్తిదాయకంగా వుండాలే కానీ అన్యమతస్తులను హింసించిన వ్యక్తుల విగ్రహాలను ఏర్పాటు చేసి ఘర్షణలకు ఊతమిచ్చేవిగా వుండకూడదని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గసభ్యులు సంజీవరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్, పట్టణ ఉపాధ్యక్షులు భీమలింగేశ్వర్‌రెడ్డి, పట్టణ కోశాధికారి వేణు, నాగేశ్వరరావు, ఎస్‌సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మండల శివ, కిసాన్ జిల్లా కార్యదర్శి బాలకంబగిరి, యువమోర్చా జిల్లా కార్యదర్శి మహేష్, యువమోర్చా పట్టణ అధ్యక్షులు ఈశ్వర్‌రాజు, యువమోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర పాల్గొన్నారు.

## ఏపిఎల్ మిక్స్‌డ్ జెండర్ మ్యాచ్‌లలో ఆర్డిటీ, టిసిప విజయం సాధించాయి



విజయం సాధించిన ఆర్డిటీ జట్టు



సెంచరీ సాధించిన హేమచంద్రనాయక్

**అనంతపురం క్లాక్‌టవర్,నవంబర్ 25, ప్రభాతవార్త**

అనంతపురం స్పోర్ట్స్ విలేజ్‌లో జరిగిన ఏపిఎల్ మిక్స్‌డ్ జెండర్ లీగ్ మ్యాచ్‌లో హేమచంద్ర నాయక్ సెంచరీ సాధించారు. శనివారం ఉదయం రాప్తాడు వర్సెస్ పిటిసి మ్యాచ్‌ను ఏడిసిఏ కార్యదర్శి కె.మధు ఆచారి,కోచ్‌లు టివి.చంద్రమోహన్‌రెడ్డి,ప్రవీణ్ పర్యవేచ్చించారు.హాకీ గ్రౌండ్‌లో రాప్తాడు టాస్ గెలచి బ్యాటింగ్ ఎంచుకుంది.రాప్తాడు 20 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 211 పరుగులు చేశారు.హేమచంద్రనాయక్ 74 బంతుల్లో 128 పరుగులు చేశాడు.పిటిసి 20 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 77 పరుగులు చేశారు.రాప్తాడు 134 నరుగుల తేడాతో గెలచింది.హాకీ గ్రౌండ్‌లో మధ్యాహ్నం టిసిప వర్సెస్ పిటిసి మధ్య మ్యాచ్ జరిగింది.టాస్ గెలచి టిసిప బ్యాటింగ్ ఎంచుకుంది.టిసిప 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 118 పరుగులు చేశారు.పిటిసి 12.5 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 35 పరుగులు చేశారు.టిసిప 83 పరుగుల తేడాతో విజయం సాధించింది.

## రూరల్ మండల వ్యవసాయ అధికారినిగా కె.సాయిలక్ష్మి

**అనంతపురం రూరల్, నవంబర్25ప్రభాతవార్త**



నూతన ఎంఏఓ సాయిలక్ష్మి

అనంత రూరల్ మండల నూతన వ్యవసాయశాఖ అధికారినిగా కె.సాయిలక్ష్మి శనివారం బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎంఏఓగా బాధ్యతలు స్వీకరించిన కె.సాయి లక్ష్మికి ఏఈఓలు మురళికృష్ణ, అలేఖ్య, వ్యవసాయశాఖ సిబ్బంది,ఆర్‌బికే సిబ్బంది, కార్యాలయ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్చాం అందజేసి స్వాగతం పలికి శుబాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన ఎంఏఓ కె.సాయిలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని వ్యవసాయశాఖ సిబ్బంది నందరిని కలుపుకుని నిత్యం మండలంలోని రైతులకు అందరికి అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికి అప్పుడు పరిష్కరానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

## అంబటి రాయుడుని కలిసిన అశోక్

**శింగనమల, నవంబర్ 25 ప్రభాతవార్త**



అంబటి రాయుడుకి పూల బొకేను అందిస్తున్న దృశ్యం

జిల్లాకు విచ్చేసిన ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడును శనివారం మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికిన వైసీపీ సీనియర్ నాయకులు బలపనూరు అశోక్‌బాబు, ఆయనతో పాటు ఆయన తనయుడు బలపనూరు జయవర్ధన్ పూల బొకేను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

## ఉప్పార్లపల్లిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రోగ్రామ్



పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ కల్పన

**నల్లచెరువు, నవంబర్ 25, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఉప్పార్లపల్లి గ్రామంలో శనివారం డాక్టర్ కల్పన ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు, వికలాంగులకు, బాలింతలకు ఇంటికి వెళ్ళి వైద్య సేవలు అందించారు. చిన్న పిల్లలను చూసి దగ్గు, జలుబు, జ్వరం ఉన్న పిల్లలకు మందులు అందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామచంద్రారెడ్డి, సూపర్‌వైజర్‌లు సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ సూర్య నారాయణరెడ్డి, సూపర్‌వైజర్ సుధాకర్, డిఈఓ భార్గవి, ఎంఎల్‌హెచ్‌పి హరిత, ఆశ వర్కర్లు, సౌందర్య, ప్రభావతి, పైలెట్ మోహన్‌రెడ్డి,108 సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల కోసం కొట్టించుకోవడానికైనా సిద్ధం..

- రాజకీయాల్లోకి కొత్తగా రాలేదు- 20 ఏళ్లుగా ప్రజల్లోనే బ్రతుకుతున్నాం. - మిత్రమా .. మనిషి జీవితకాలం నటించలేదరు - అన్ని వర్గాలను మోసం చేసిన వైకాపా - అభివృద్ధి పనులను చూపిస్తూ కందికుంట సెల్ఫీ ఛాలెంజ్



తమ హయాంలో జరిగిన అభివృద్ధిని చూపుతున్న కందికుంట వెంకట ప్రసాద్



మైనార్టీ ఫంక్షన్ హాల్ వద్ద సెల్ఫీ తీసుకుంటున్న కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, నవంబర్ 25 ప్రభాతవార్త**

స్థానిక ప్రజా ప్రతినిధి నిన్నటిరోజు బూతులు తిడుతున్నారని, ప్రజల కోసం తిటి ్టంచుకోవడానికి, కొట్టించుకోవడానికైనా సిద్దంగా ఉన్నామని, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శనివారం టిడిపి హయాంలో చేసిన అభివృద్ధిని చూపిస్తూ ఎమ్మెల్యే సిద్దారెడ్డికి కందికుంట వెంకట ప్రసాద్ ఛాలెంజ్ విసిరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అడ్డగోలుగా దొంగలుగా ప్రచార ఆర్భాటాలు మాని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని స్థానిక ప్రజా ప్రతినిధిని ఉద్దేశించి సూచించారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నా వంతుగా నియోజకవర్గానికి రుణపడి ఉండాలన్న ఆలోచనతోనే పలు అభజవృద్ది కార్యక్రమలు చేపట్టానని గుర్తు చేశారు. గతంలో శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి చైర్మన్‌గా ఉన్న ప్రతాప్‌రెడ్డి శివాలయంకు నిధులు కేటాయిస్తుంటే ఆ నిధులను చలపతి నాయుడు స్వగ్రామానికి కేయించాలని తెలిపానని, సొంత నిధులతో శివాలయంలో కళ్యాణ మండపం నిర్మించామన్నారు. క్రిస్టియన్స్ కోసం కమ్యునిటీ హాలును 10క్షల సొంత నిధులతోపాటు ఎంపి ల్యాండ్ ్స 5 లక్షలు, ఎమ్మెల్యే గ్రాంట్స్ కింద 5 లక్షలతో నిర్మించామన్నారు. ముస్లిం సోదరుల రుణం తీర్చుకోవాలన్న ఆలోచనతో నా వంతుగా సొంత నిధులతో షాది మహల్ నిర్మించి ఇచ్చామని తెలిపారు. మైనార్టీ పక్షపాతి అని చెప్పుకునే వైకాపా జిల్లాలోనేకాదుపక్క జిల్లాల్లో కూడా ఇలీఆంటి షాధి మహల్ నిర్మించారా అని సవాల్ విసిరారు. ప్రజా ప్రతినిధి విమర్శలు చేశారు, కొన్ని ప్రశ్నలు సంధించారు.. అత్యంత ప్రేమగా ఆయన ఒక సెల్ఫీ ఛాలెంజ్ విసరమన్నారు. అందులో భాగంగా ప్రతి పక్ష పార్టీ ఎమ్మెల్యేగా తాను ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని తెలియజేసేందుకు సెల్ఫీలు తీసుకుని ఛాలెంజ్ విసురుతున్నారు. టిడిపి హయాంలో చేసిన అభివృద్ధిని అధికార పార్టీల నాయకులకు చూపించే విధంగా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నిన్నటి రోజున స్థానిక ప్రజా ప్రతినిధి మాపై నింధారోపణలు చేస్తూ బూతులు తిడుతున్నారని, ప్రజల కోసం ఓర్పుగా ఉంటామన్నారు. ప్రజలకు జవాబు దారి తనంగా సమాధానం చెప్పాల్సిన ప్రజా ప్రతినిధి ఇష్టాను సారంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాజకీయాల్లో కొత్తగా రాలేదని గెలిస్తే ఓడితే మాయమై పోలేదని ప్రల కోసం, వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఈ విషయం గుర్తించుకుంటే మంచిదని హితవు పలికారు. 20 ఏళ్లుగా ప్రజల్లోనే బ్రతుకుతున్నామని ఒకే పార్టీ, ఒకే నాయకత్వం కింద ఛలామని అవుతున్నానని, కచ్చితంగా అదే రకంగా పని చేస్తూ ముందుకు పోతున్నామన్నారు. దొంగలు అడ్డగోలుగా మాట్లాడేవారు ఒక ప్రాంతం, పార్టీలో ఉ ండలేరన్నారు. మిత్రమ మనిషి జీవిత కాలం నటించ లేరని ఆ విషయం మంచిదని, గ్లోబల్ ప్రచారం చేసి రాజకీయాలు చేసే రాజకీయాలు చేసే వైసీపీ నాయకులను ప్రజలు నమ్మవద్దని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వం ముస్లిం సో దరులను అన్ని రకాలుగా మోసం చేశారని, తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. క్రిష్టియన్, పేద ప్రజలను వైకాపా పార్టీ మోసం చేస్తోందని విమర్శలు గుప్పించారు. బాధ్యతగా ఉండాల్సిన ప్రజా ప్రతినిధులు రుణం తీర్చుకునే విధంగా కాకుండా వాళ్ల వ్యాపార దృక్పథంలోనే రాజకీయాలు కొనసాగిస్తున్న చర్యలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మోసాలను పూర్తి స్థాయిలో వివరిస్తామన్నారు. ఎలక్షన్ వరకు మేము చేసిన అభివృద్ధిని, వారు చేసిన తప్పిదాలను ఎత్తి చూపొచ్చున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధి మాట్లాడిన మాటలకు ఎటువంటి పరిస్థితుల్లోనైనా ఆహ్వానిస్తామని అధికార పార్టీ నాయకులు కొట్టినా, తిట్టినా ఏ మాత్రం పట్టించుకోవద్దని టీడీపీ శ్రేణులకు సూచించారు.

# మత్తుపదార్థాల నియంత్రణకు పటిష్టచర్యలు చేపట్టండి

## - డిఆర్‌ఓ కొండయ్య, అడిషనల్ ఎస్‌పి ఎన్.విష్ణు

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య, జిల్లా అదనపు ఎస్‌పి ఎన్. విష్ణులు సంయుక్తంగా పిలుపునిచ్చరు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు వారు మత్తుపదార్థాల నియంత్రణపై జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌వో,ఎఎస్‌పిలు మాట్లాడుతూ, ప్రతి నెల నాలుగవ శనివారం డ్రగ్స్ నియంత్రణపై జిల్లా కలెక్టర్ అధ్యక్షుతన సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని, గంజాయి, ఇతర మాదవక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నియ ంత్రణకు సంబంధించి కమిటీలు చురుకుగా పనిచేయాలన్నారు. వీటి నియంత్రణకు కఠినచర్యలు తీసుకోక పోతే అరికట్టడం అసాధ్యమన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, పాఠశాలల్లో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించాలన్నారు. వివిద కర్మాగారాలలో పనిచేసే కార్మికులకు అవగాహన కార్యక్రమాలు చురుకుగాచేటప్టాలన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాఉల వినియోగిస్తున్నట్లు తెలిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మారుమూల గ్రామాలు,వ ్యవసాయ భూముల్లో అంతర్‌పంటగా వేస్తున్న గంజాయి ఉత్పత్తులను గుర్తించి సమాచారాన్ని పోలీసులకు చేరవేయాలని, మాదక ద్రవ్యాల నిర్మూలనకు పూర్తీచర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలు 14500 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఎం.రవికుమార్, అర్బన్ సిఐ కొండారెడ్డి, డిసిహెచ్‌ఓ తిప్పేనాయక్, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, డిఇఓ మీనాక్షి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగప్రసాద్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, బిసి సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, సెరికల్చర్‌అధికారి పద్మమ్మ, ఐసిడిఎస్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# నూతన రథోత్సవానికి విరాళం అందజేత

**రాయదుర్గం రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త**

మండల పరిధిలోని 74 ఉడేగోళంలోని శ్రీ ఆంజినేయ స్వామి నూతన రథోత్సవానికి ఆలయ పెద్దలకు కొరకు ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డిని విరాళం కోరగా వెంటనే స్పందించి తనవంతుగా 21వేలు రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పెద్దలు మాట్లాడుతూ.. సంపాదించిన దానిలో దానం చేసే దైవగుణం కొందరికే సాధ్యం అది ఏపిఐఐసి చైర్మన్ మెట్టుకే సాధ్యమని అన్నారు. అంజన్న నూతన రథోత్సవానికి విరాళం కోరగానే వెంటనే అందజేసినం దుకు ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డికి ధన్యవాదా లు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ



రథోత్సవానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

మున్సిపల్ చైర్మన్ ఉపేంద్రరెడ్డి, ఆలయ ధర్మకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# డి.కె.శివకుమార్ చెప్పినట్లుగా నడుచుకుంటున్న ప్రభుత్వం

## - మాజీ మంత్రి బి.శ్రీరాములు



బళ్లారిలో అగ్రి కోల్డ్ స్టోరేజ్ గోడౌన్‌ను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి బి.శ్రీరాములు

**బళ్లారి, నవంబర్25, ప్రభాతవార్త;**

ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్‌పై ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణపై గత బీజేపీ ప్రభుత్వం సీబీఐ దర్యాప్తుకు చేసిన అనుమతిని ప్రస్తుతం సిద్ధరామయ్య నేతృత్వంలోని ప్రభుత్వం ఉపసంహరించుకోవడం ద్వారా ప్రభుత్వం డి.కె.శివకుమార్ చెప్పినట్లుగా నడుచుకుంటుండడం కనిపిస్తున్నదని మాజీ మంత్రి బి.శ్రీరాములు ఆరోపించారు. నగరంలోని ఏపీఎంసీ ఆవరణలో అగ్రికోల్డ్ స్టోరేజీ గోదామును శనివారం ప్రారంభించి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాన్ని డి.కె.శివకుమార్ తన గుప్పెట్లో పెట్టుకొని ఆడిస్తున్నట్లుగా ఉన్నదని, ప్రజాతీర్పు ప్రభుత్వం కాస్త శివకుమార్‌కు తలవంచినట్లయ్యిందని, మంత్రివర్గం తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రభుత్వం, న్యాయ వ్యవస్థల మధ్య జరుగుతున్న సంఘర్షణగా కనిపిస్తున్నది. దీన్ని బట్టి చూస్తే రాష్ట్రంలో శాంతిభద్రతల వ్యవస్థ క్షీణించి ప్రజాప్రభుత్వ వ్యవస్థకు విఘాతం కలిగినట్లుగా ఉన్నదన్నారు. నాటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చట్టబద్ధమైంది. డి.కె.శివకుమార్ తప్పు చేయకుంటే కోర్టులో ఎదుర్కొనాలి. ఈవిధంగా ప్రభుత్వాన్ని తన చేతుల్లో పెట్టుకుని సీబీఐ దర్యాప్తుకు ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకోవడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు. తన స్నేహితుడు, కళ్యాణ కర్ణాటక పార్టీ నాయకుడు, గంగావతి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గాలి జనార్ధన్‌రెడ్డి తిరిగి బీజేపీ పార్టీలోకి వస్తే స్వాగతం పలుకుతామని, ఆయన ఒక్కరే కాదు, పార్టీకి ఎవరు వచ్చినా పార్టీకి బలం చేకూరినట్లవుతుందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అయినా గాలి జనార్ధన్‌రెడ్డి బీజేపీలో చేరే విషయమై పార్టీ రాష్ట్రాధ్యక్షుడు విజయేంద్రకు వదిలిన విషయమని, దీని గురించి తాను అనవసర వ్యాఖ్యలు చేయనని చెప్పారు. మేమంతా కలిసి ఉన్నప్పుడు బీజేపీ అధికారంలో ఉంది. విడిపోయినప్పుడు బీజేపీ రాష్ట్రంలో అధికారం కోల్పోయింది. మళ్లీ ఒక్కటిగా కలిస్తే బీజేపీకి మరింత శక్తి వచ్చినట్లవుతుందని నర్మగర్భంగా చెప్పారు.

# సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి



సచివాలయం భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి, తదితరులు

**పెద్దవడుగూరు, నవంబర్ 25 ప్రభాతవార్త**

మండలంలోని అప్పేచెర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనం, రైతు భరోసా కేంద్రం భవనాలను శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు. ముందుగా మండల నాయకులు ఎమ్మెల్యే కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయా భవనాలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసమే ముఖ్యమంత్రి జగనన్న సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చారన్నారు. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# పూర్వపు విద్యార్థుల సహకారం మరువలేనిది

## - మీ అనుభవాలను నేటి విద్యార్థులకు అందించండి

## - జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్



పూర్వపు విద్యార్థులతో విసి రంగ జనార్ధన్

**అనంతపురం సిటీ, నవంబర్ 25 ప్రభాతవార్త**

జెఎన్‌టియు అభివృద్దిలో పూర్వపు విద్యార్థులు అందిస్తున్న సహకారం, సేవలు ఎనలేనివని విసి రంగ జనార్దన్ పేర్కొన్నారు. జెఎన్‌టియుఏలో 1979-83 సివిల్ ఇంజినీరింగ్ విభాగపు విద్యార్థుల సమ్మేళనాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విసి రంగ జనార్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జె ఎన్‌టియుఏలో చదివిన అనేక మంది విద్యార్థులు నేడు ఉన్నత పదవులు అధిరోహించారన్నారు. పూర్వపు విద్యార్థుల కలయిక అంటే కుటుంబంతో కలసిన అనుభూతి ఉంటుందన్నారు. పూర్వపు విద్యార్థులు నేటి విద్యార్థులకు తన అనుభవాన్ని, సలహాలు, సూచనలు అందిస్తూ ఉండాలని సూచించారు. యూనివర్సిటీ అభివృద్దిలో పూర్వపు విద్యార్థుల సలహాలు, సూచనలు ఎప్పుడూ తీసుకుంటామని, కళాశాల అభివృద్దిలో కూడా తోడుగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ విజయ్‌కుమార్, రిజిస్ట్రార్ శశిధర్, కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, పూర్వపు విద్యార్థులు సుదర్శన్‌రావు, నారాయణరెడ్డి, ఆనందరావు, త్యాగరాజన్, వెంకటరామయ్య, సత్యనారాయణ, నారాయణరావుతోపాటు దాదాపు 100 మంది పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాల్లోనే అత్యుత్తమైనది భారత రాజ్యాంగం

## -మహాత్మా డిగ్రీ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా॥కె.కె.ప్రసాద్

**ఉరవకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త**



రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా॥కె.కె.ప్రసాద్

ప్రపంచ దేశాల్లోనే భారత రాజ్యాంగం అత్యుత్తమమైనదని కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా॥కె.కె.ప్రసాద్ అన్నారు. పట్టణంలోని మహాత్మా డిగ్రీ కళాశాలలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం జరుగగా కళాశాల కరెస్పాండెంట్ వి.షాజహాన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హెచ్.హనుమన్న, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె.సత్యనారాయణ, ఎ.సంజయ్‌లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రాజ్యాంగ నిర్మాత డా॥బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా॥కె.కె.ప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని న్యాయ దినోత్సవంగా కూడా పిలుస్తారని ఇది రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం జరుపుకోవడం జరుగుతోందన్నారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించగా 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

## -సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్

**ఉరవకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలు, అందుకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అడుగులకు మడుగులొత్తుతున్న వైఖరికు నిరసగా ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న మహాధర్నాకు రైతులు, కూలీలు, కౌలు రైతులు, అన్నివర్గాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎ.రంగారెడ్డి, రైతు సంఘం నాయకులు మురళి, రవికుమార్, వీరాంజినేయులు, శీనప్ప, సిద్దప్పలతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయే విధంగా ప్రధాని నరేంద్రమోది చట్టాలను చేస్తుంటే దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాలు వ్యతిరేకించాయన్నారు. కార్మికులు పోరాడి సాదించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం దుర్మార్గమన్నారు.

# నేడు గవిమఠంలో కార్తీక పౌర్ణమి దీపోత్సవం

## -సహాయ కమీషనర్, మేనేజర్ కె.చిట్టెమ్మ

**ఉరవకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం కార్తీక శుద్ధ పౌర్ణమి ఆదివారం సాయంత్రం 6.30 గంటల నుండి 7.30 గంటల వరకు కార్తీక దీపోత్సవం జరుగుతుందని గవిమఠ సంస్థానం సహాయ కమీషనర్, మేనేజర్ కె.చిట్టెమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మఠం 8వ పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్ర మహాస్వామి ఆదేశాల మేరకు ఉదయం సుప్రభాత సేవ, గవిసిద్దేశ్వరస్వామికు, మఠం తొలి పీఠాధిపతి జగద్గురు కర్ర్య కరిబసవ రాజేంద్ర మహాస్వామి జీవ సమాధికు రుద్రాభిషేకాలు జరుగుతాయన్నారు. సాయంత్రం కార్తీక దిపోత్సవం జరుగుతుందని భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి దీపోత్సవంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# టిడిపికి పెరిగిన ప్రజాదరణ.....కాలవ ప్రకటన.



బాబుష్యూరిటిలో పాల్గొన్న మాజీ మంత్రి, తెదేపా నాయకులు.



ప్రజలకు అభివాదం చేస్తున్న మాజీ మంత్రి కాలవ...

**రాయదుర్గం, నవంబర్ 25 ప్రభాతవార్త:**

ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి ఎనలేని ఆదరణ లభిస్తోందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. బాబుష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటి కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం పట్టణంలోని 5వ వార్డులో ఆయన విస్తృతంగా పర్యటించారు. తెలుగుదేశం పార్టీ మినీ మ్యానిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఆరాచకపాలతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారన్నారు. నాలుగున్నరేళ్లలో జగన్ సర్కార్ ఆరుసార్లు విద్యుత్ చార్జీలను పెంచిందన్నారు. పెట్రోల్, డిజిల్, నిత్యావసర సరుకుల ధరలను విపరీతంగా పెంచడంతో బడుగు, బలహీన వర్గాలపై మోయలేని భారాన్ని వైసీపీ ప్రభుత్వం మోపిందన్నారు. నవరత్నాల పేరుతో అమయాక ప్రజలను నమ్మించి, గెలిచిన జగన్ అరకొర సంక్షేమ పథకాలలో దారుణంగా మోసం చేస్తున్నాడన్నారు. అమాయక ప్రజలను మరోసారి మోసం చేయడానికి ఈ రాష్ట్రానికి మళ్లీ జగన్ కావాలా? అని ప్రశ్నించారు. వైసీపీ అరాచకాలను ప్రశ్నించిన వారి పై అక్రమ కేసులు బనాయించడానికి మళ్లీ ఈ రాష్ట్రానికి జగన్ కావాలా అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, 5వ వార్డు ఇంచార్జీ కడ్డిపుడి మహబూబ్‌బాషా, 5వ వార్డు బిఎల్ పాండు, కౌన్సిలర్ కురుబ ప్రశాంతి, మున్సిపల్ వైస్ చైర్మెన్ గాజుల వెంకటేశులు, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, మైనార్టీ సెల్ జమీల్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి ఇనాయత్‌బాషా, మాజీ కౌన్సిలర్ కెడిమి సుమలత, పోరాళ్ల ధనార్జున, వై. వెంకటేశులు, ఎస్సీ సెల్ మల్లీ, పైతోట ఆంజి, కేడిమి తిప్పేస్వామి, కావలి రవి, అన్నే బసవరాజు, పూజారి శివ, ఆటో వెంకటేశులు, ఎల్లప్ప ప్రహ్లాద తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటే భవిష్యత్తుకు గ్యారెంటే అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి

## - క్లస్టర్ యూనిట్ల సమావేశంలో వైకుంఠం ప్రభాకర్ చౌదరి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ అర్బన్ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

**అనంతపురం అర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త**

బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అంశాలను విస్తృతంగా ప్రజలకు తీసుకెళ్లాలని, అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో భాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ టాప్ టెన్‌లో ఉండాలని, అందుకు క్లస్టర్, యూనిట్, ఇన్‌చార్జ్‌లు బూత్ ఇన్‌చార్జ్‌లతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. బూత్ ఇన్‌చార్జ్‌లు గ్యారెంటీ బాండ్లను అందించే సమయంలో ఓటరు జాబితా సరిచేసుకొని, దొంగ ఓట్లను గుర్తించాలన్నారు. ఉన్న ఓట్లను తొలగించినా తన దృష్టికి తీసుకురావాలని, ఓటర్ వెరిఫికేషన్‌లో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని కష్టపడి పని చేయాలని సూచించారు. పార్టీలో కష్టపడి పని చేసే వారిని గుర్తిస్తామని, వారికి సముచిత ప్రధాన్యమిస్తామని పేర్కొన్నారు. ప్రతిరోజు క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు బూత్ ఇన్‌చార్జ్‌లలో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

# బాధిత చిన్నారి చదువుకు తోడుగా ఉంటాం

## - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ



బాధిత చిన్నారిని పరామర్శిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం సిటీ, నవంబర్ 25 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలో ఎపిపి దంపతుల చేతిలో చిత్ర హింసలకు గురైన చిన్నారి చదువుకు ప్రభుత్వ పరంగా తోడుగా నిలుస్తామని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ భరోసా ఇచ్చారు. ఇటీవల ఏపిపి నివాసంలో పనిచేస్తున్న మైనర్ చిన్నారిని ఎపిపి కుటుంబీకులు చిత్రహింసలకు గురి చేయడంతో తీవ్ర గాయాలైన చిన్నారిని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ శనివారం బాధిత చిన్నారిని పరామర్శించి సంఘటనపై ఆరాతీశారు. అధైర్య పడవద్దని ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మద్యలో ఆపివేసిన చదువును కొనసాగించేలా, కుటుంబానికి కావాల్సిన చేయూతను ఇస్తామని, ప్రభుత్వ పరంగా అన్ని విధాలా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆర్ఎంఓతో జడ్పి చైర్మన్ బాలిక ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన చికిత్సఅఉ ందించి త్వరగా బాలిక కోలుకునేలా చూడాలని సూచించారు.

# మొదటిరోడ్డు ఆలయాన్ని సందర్శించిన దేవాదాయశాఖ చీఫ్ ఇంజనీర్



ప్లాన్‌ను పరిశీలిస్తున్న అధికారి

**అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలోని ప్రాచీనమైన మొదటి రోడ్డు శ్రీకాశీ విశ్వేశ్వర కోదండరామాలయం పునర్‌నిర్మాణం నిమిత్తం ఆలయాన్ని దేవాదాయశాఖ చీఫ్ ఇంజనీర్ శనివారం రాష్ట్ర దేవాదాయశాఖ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్‌తో కలిసి పరిశీలించారు. దేవాదాయశాఖ సలహాదారు అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆలయ అభివృద్ధి పనులు చేయాలన్న కోరిక మేరకు అనంతపురం పట్టణం మొదటి రోడ్డులోని దేవాలయాన్ని దేవాదాయ చీఫ్ ఇంజనీర్ సుసర్ల శ్రీనివాస్, కర్నూల్ డివిజన్ డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్ హరిత, ఆలయ కమిటీ సభ్యులు వెంకటస్వామి, సురేష్, ఆలయ ఇఒ సాకే రమేష్‌బాబుతో కలిసి ఆలయ స్థితిగతులను తెలుసుకున్నారు. ఆలయంపైభాగాన అయ్యప్ప ఆలయం విమానం గోపురానికి వున్న విగ్రహాలు మార్పు చేయాలని అలాగే శారదా అమ్మవారి గుడికి విమానగోపురం లేనందున నూతనంగా నిర్మించాలని ఆలయ ఆవరణలో వున్న శివాలయం, అయ్యప్ప, శారదేవి అమ్మవారు రామాలయం గర్భగుడులు బాగున్నాయని వాటిని పునఃనిర్మించనవసరం లేదని ముఖమండపం సాలహారంలను రీ కన్‌స్ట్రక్షన్ చేసుకోవాల్సిందిగా సూచించారు. ఇంజనీర్స్ వేసిన ప్లాన్లు, ఎస్టిమేట్స్‌లను సవరిస్తూ కమీషనర్ ఆమోదం కొరకు పంపించమని డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. ఉత్తర్వులు వచ్చిన వెంటనే 10 రోజుల్లోపు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని జ్వాలాపురం శ్రీకాంత్ తెలియచేశారు. ఈ కార ్యక్రమంలో అనువంశిక సభ్యుడు హోసూరు రామసుబ్రమణ్యం, తిమ్మారెడ్డి, సుబ్రమణ్యం, మాజీ కార్పోరేటర్ లక్ష్మీరెడ్డిలు పాల్గొన్నారు.